ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -359 పేజీలు - 08 వెల - 04/- గురువారం 27 నవంబర్ 2025




# అదరగొట్టిన 'మాక్ అసెంబ్లీ'



**ఏపీ అసెంబ్లీలో అదరగొట్టిన విద్యార్థులు..**

**నిజమైన సభను తలపించిన 'మాక్ అసెంబ్లీ'**

**రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో 'మాక్ శాసనసభ'**



అమరావతి, **నవంబర్ 26, ఆంధ్ర ప్రగతి**

చట్టాలు చేయడం ముఖ్యం కాదు, వాటిని పాటించడమే అత్యంత ప్రధానం. ప్రతిపక్షం లేవనెత్తిన సమస్యలకు ప్రభుత్వం నిర్మాణాత్మకంగా పరిష్కారం చూపినప్పుడే అది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ స్ఫూర్తిని చాటుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలోని రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. రాజ్యాంగ విలువలు, చట్టసభల కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న ఆలోచనకు ఇది రూపం దాల్చిందిమిగతా 2లో...

# జలాల కేటాయింపులపై పునఃసమీక్షకు అంగీకరించం

**కృష్ణా జలాలపై హక్కును వదులుకోబోమని చంద్రబాబు స్పష్టం**

**జలాల కేటాయింపులపై పునఃసమీక్షకు అంగీకరించేది లేదని వెల్లడి**

**కేంద్రం ముందు బలమైన వాదనలు వినిపించాలని అధికారులకు ఆదేశం**

**వరద జలాలను మాత్రం సామరస్యంగా పంచుకోవడానికి సిద్ధమని ప్రకటన**

**జలవనరుల శాఖ అధికారులతో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష**



అమరావతి, **నవంబర్ 26, ఆంధ్ర ప్రగతి**

కృష్ణా నదీ జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ హక్కులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదులుకునే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. జలాల కేటాయింపులపై ట్రైబ్యునల్ చేపట్టిన పునఃసమీక్షను అంగికరించబోమని ఆయన తేల్చిచెప్పారు. అమరావతిలో జలవనరుల శాఖ అధికారులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై కేంద్రం వద్ద రాష్ట్ర వాదనలను బలంగా వినిపించాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. అయితే, వరదల సమయంలో వచ్చే నీటిని మాత్రం సామరస్యపూర్వక వాతావరణంలో పంచుకోవడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఇది తెలుగు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

## నేటి నుంచి నామినేషన్లు




**పారదర్శకంగా సర్పంచ్ ఎన్నికలు**

**మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు**

**అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు : ఎస్ఈసీ రాణికుముదిని**

## దూసుకొస్తున్న సెన్యార్ తుఫాన్

**తుపాన్‌గా బలపడిన తీవ్రవాయుగుండం.**

**ఏపీకి వర్ష సూచన.. పలు జిల్లాలకు అలర్ట్**

**మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని వార్నింగ్**

**తుపాను ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు**



అమరావతి, **నవంబర్ 26, ఆంధ్ర ప్రగతి**

నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక, హిందూ మహాసముద్రం మీదుగా అల్పపీడనం కొనసాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.ఇది రాబోయే 12 గంటల్లో ఉత్తర- వాయువ్య దిశగామిగతా 2లో...

## నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణాలా?

**విచ్చలవిడిగా మద్యం దుకాణాల ఏర్పాటు**

**ఇలాగైతే రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుంది**

**తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు**




హైదరాబాద్, **నవంబర్ 26, ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇదే పరిస్థితి కొనసాగితే తెలంగాణ రాష్ట్రానికి కొత్త పేరుమిగతా 2లో...

## గ్రీవెన్స్ పై ఎమ్మెల్యేలు అలసత్వం

**23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు నోటీసులు**

**నారా లోకేష్ సంచలన నిర్ణయం**



అమరావతి, **నవంబర్ 26, ఆంధ్ర ప్రగతి**

తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ, మంత్రి నారా లోకేశ్ జోనల్ కో-ఆర్డినేటర్లతో మంగళవారం మంగళగిరిలోని పార్టీ హెడ్‌క్వార్టర్స్‌లో సమావేశం నిర్వహించారు. పార్టీపై నిర్లక్ష్యం, కార్యకర్తలను పట్టించుకోని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసిన లోకేశ్, గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించని 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు ఫార్మల్ నోటీసులు జారీ చేయాలని జోనల్ ఇన్‌చార్జ్‌లకు ఆదేశించారు.మిగతా 2లో...

## చంద్రబాబుకు రైతుల ఉసురు తగులుతుంది

**కూటమి పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదన్న జగన్**

**టన్ను రూ.30 వేలు పలికిన అరటి ఇప్పుడు రూ.2 వేలకే పరిమితమైందని ఆవేదన**

**18 నెలల్లో రైతులకు ఒక్క రూపాయి ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వలేదని విమర్శ**



అమరావతి, **నవంబర్ 26, ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్‌లో రైతుల పరిస్థితి దారుణంగా తయారైందని, కూటమి ప్రభుత్వ పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని వైసీపీ అధినేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అరటి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. మిగతా 2లో...

## పరకామణి కేసులో సీఐడీ విచారణకు హాజరైన మాజీ ఏఈవో ధర్మారెడ్డి

**హైకోర్టు ఆదేశాలతో కేసును దర్యాప్తు చేస్తున్న సీఐడీ**



## ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగం

**ఢిల్లీ సంవిధాన్ సదన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**75వ భారత రాజ్యాంగ దినోత్సవ సభ**

**ఆయా భాషల్లో ప్రచురించిన రాజ్యాంగ డిజిటల్ వర్షన్ విడుదల**



న్యూఢిల్లీ **:నవంబర్ 26, ఆంధ్ర ప్రగతి**

భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీ సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్ వేదికగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోడీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి కీలక ప్రసంగం చేశారు. కార్యక్రమానికి హాజరైన వారితో భారత రాజ్యాంగ ప్రవేశికను చదివించారు. తెలుగు, ఒడియా, అస్సామీస్, కాశ్మీరీ, బోడో,మిగతా 2లో...

## దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా అడుగులు

**కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం**

**అరుదైన ఖనిజాల కోసం ప్రత్యేక చర్యలు**

**19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం**

**రెండు కీలక రైల్వే ప్రాజెక్టులకూ గ్రీన్ సిగ్నల్**

**కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్విని వైష్ణవ్**



**న్యూఢిల్లీ, నవంబర్ 26, ఆంధ్ర ప్రగతి**

దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా కేంద్ర కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఒకేసారి నాలుగు ప్రధాన నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడం అత్యంత ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది మోదీ సర్కార్.మిగతా 2లో...

## గ్రామాలకు పల్లెపండుగ 2.0

**రూ. 6787 కోట్లతో అభివృద్ధి**

**ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్**

**కేశనపల్లి కొబ్బరి రైతులతో పవన్ ముఖాముఖి**

**కోనసీమ కొబ్బరి రైతుల గొంతుకనవుతానని వ్యాఖ్య**

**సంక్రాంతి తర్వాత డ్రెయిన్ల సమస్యకు**

**శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ**



అమరావతి,**నవంబర్ 26, ఆంధ్ర ప్రగతి**

'రాష్ట్రంలోని గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా 4 వేల కిలోమీటర్లు రోడ్లు నిర్మించినట్లే, పల్లె పండగ 2.0లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా మిగతా 2లో...

# మధుమేహ వ్యాధిపై సదస్సునిర్వహించిన నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం.!

**సదస్సులో ప్రసంగించిన డాక్టర్ సునీత, డాక్టర్ కీర్తి,డాక్టర్ హరిత,డాక్టర్ అనుప్రియ, డాక్టర్ చరిష్మా, డాక్టర్ వకుళ క్రాంతి.**

**డయాబెటిస్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం: మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్యదర్శులు డాక్టర్ సునీత, డాక్టర్ శైల.**





కంటి రెటీనా పై చక్కర వ్యాధి ప్రభావం పై మాట్లాడుతున్న నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ వకుళ క్రాంతి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 26:**
ప్రపంచ డయాబెటిక్ ( మధుమేహ వ్యాధి) అవగాహన మాసోత్సవం పురస్కరించుకుని, నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం ఆధ్వర్యంలో, మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్యదర్శులు డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ ల నిర్వహణలో స్థానిక మధుమణి నర్సింగ్ హెూమ్ సమావేశ భవనంలో "శరీరంలో వివిధ అవయవాలపై డయాబెటిస్ ప్రభావం" అన్న అంశంపై 6 మంది వివిధ విభాగాలకు చెందిన మహిళా వైద్య నిపుణులు మల్టీమీడియా ప్రజెంటేషన్ చేసి ప్రసంగించారు.
చక్కెర వ్యాధి ఉన్నగర్భిణీ స్త్రీల కాన్పులలో తీసుకోవలసిన జాగ్రత్తలపై గైనకాలజీ నిపుణురాలు డాక్టర్ అనుప్రియ, నరాలపై డయాబెటిస్ ప్రభావం అంశంపై న్యూరాలజిస్ట్ డాక్టర్ సునీత, మూత్రపిండాలపై డయాబెటిస్ చూపే ప్రభావంపై నెఫ్రాలజిస్ట్ డాక్టర్ కీర్తి, డయాబెటిస్ ఉన్న వారిలో చర్మవ్యాధులపై చర్మవ్యాధి నిపుణురాలు డాక్టర్ హరిత, చక్కెర వ్యాధి ఉన్నవారిలో సంభవించే అత్యవసర చికిత్సలపై క్రిటికల్ కేర్ నిపుణురాలు డాక్టర్ చరిష్మా, కంటి రెటీనాలో డయాబెటిస్ చూపే ప్రభావం పై కంటి రెటినా చికిత్సా నిపుణురాలు డాక్టర్ వకుళ క్రాంతి సదస్సుకు హాజరైన వైద్యులకు అవగాహన కల్పించారు. తదుపరి చక్కర వ్యాధి గురించిన జాగ్రత్తలు,నూతన వైద్య విధానాలపై జరిగిన చర్చా కార్యక్రమంలో నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు,ఐఎంఏ నంద్యాల పూర్వ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, న్యూరాలజిస్ట్ డాక్టర్ వరదరాజు, ప్రముఖ సర్జన్ డాక్టర్ గెలివి సహదేవుడు, ఫిజీషియన్ డాక్టర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన,మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్యదర్శులు డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ ల నిర్వహణలో జరిగిన సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ షుగర్ వ్యాధి శరీరంలో అన్ని అవయవాలపై ప్రభావం చూపించి అనేక జబ్బులకు కారణం అవుతున్నదని దానిపై నూతన ఆవిష్కరణల గురించి వైద్యులకు అవగాహన కల్పించే సదస్సు మహిళా వైద్య నిపుణులతో నిర్వహించడం అభినందనీయమన్నారు.
నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు,కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ షుగర్ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. డాక్టర్ మాధవి, ఐఎంఏ రాష్ట్ర మహిళా వైద్య విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య మాట్లాడుతూ భవిష్యత్తులో వివిధ వర్గాల మహిళలకు చక్కెర వ్యాధి పరీక్షలు చేసి తగిన సూచనలు,సలహాలు అందజేసే కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర సంక్షేమ పథక వైస్ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం కార్యదర్శి డాక్టర్ వసుధ, అధిక సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు.



ప్రసంగించిన నెఫ్రాలజిస్ట్ డాక్టర్ కీర్తి.



నరాలపై డయాబెటిస్ ప్రభావం పై ప్రసంగించిన న్యూరాలజిస్ట్ డాక్టర్ సునీత.



ప్రసంగిస్తున్న చర్మవ్యాధి నిపుణురాలు డాక్టర్ హరిత.



ప్రసంగిస్తున్న క్రిటికల్ కేర్ నిపుణురాలు డాక్టర్ చరిష్మా.



ప్రసంగిస్తున్న గైనకాలజీ నిపుణురాలు డాక్టర్ అనుప్రియ

## మెప్మా సీఎంఎం గా భాస్కర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 26:**
నంద్యాల పట్టణ మెప్మా సీఎంఎం గా భాస్కర్ రెడ్డి బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆయన కొత్తగా బాధ్యతలు చేపట్టడంతో మెప్మా కార్యాలయంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. పట్టణ పేదల సంక్షేమం, మహిళా స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణకు ప్రాధాన్యం ఇస్తానని ఆయన తెలిపారు.



బాధ్యతలు స్వీకరించిన అనంతరం భాస్కర్ రెడ్డి తొలుత మున్సిపల్ కమిషనర్ బి శేషన్న ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు. తదనంతరం మెప్మా పీడీ వెంకటదాస్ ను కూడా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి, మెప్మా కార్యక్రమాల అమలు, శాఖల మధ్య సమన్వయంపై చర్చించారు. పేదల సంక్షేమానికి రెండు శాఖలు కలిసి సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు.భాస్కర్ రెడ్డి గతంలో నంద్యాల లో సీఎంఎం గా సేవలందించిన అనుభవం కలిగి ఉండటంతో పట్టణ పరిస్థితులు, ప్రజల అవసరాలపై పూర్తి అవగాహన ఉన్న అధికారిగా గుర్తింపు పొందారు. ఈ నేపథ్యంలో ఆయన నాయకత్వంతో మెప్మా పరిధిలోని కార్యక్రమాలు మరింత వేగం పొందనున్నాయని అధికారులు భావిస్తున్నారు.ఈ కార్యక్రమంలో సీఓలు శ్రీదేవి, సరళదేవి, లక్ష్మీదేవి, ఫాతిమా, హిమబిందు, సీ ఎల్ అర్పి రజియా తదితరులు పాల్గొని మెప్మా సీఎంఎం భాస్కర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన పాలనలో మెప్మా కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.భాస్కర్ రెడ్డి బాధ్యతలు చేపట్టడంతో నంద్యాల పట్టణంలో మెప్మా పరిపాలనకు కొత్త ఉత్సాహం వచ్చిందని పలువురు పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వం సంకల్పం..రైతన్నకు రారాజు హెూదా.

**- చంద్రబాబు , అఖిల ప్రియ అమలు చేస్తున్న కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.**

**- టీడీపీ సీనియర్ నేత , మాజీ జడ్పీటీసీ యామ గురప్ప.**

**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ నవంబర్ 26:** రానున్న ఐదేళ్లలో రైతన్నకు రారాజు స్థానం కల్పించడం కూటమి ప్రభుత్వ ధ్యేయం అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత , మాజీ జడ్పీటీసీ యామ గురప్ప తెలిపారు.శిరివెళ్ళ మండల కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు చేపట్టిన రైతుల ఇంటింటి సందర్శన కార్యక్రమంలో యామ గురప్ప ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌ% రైతు ఆదాయాన్ని పెంపొందించే కొత్త విధానాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ముందుండి అమలు చేస్తున్న రైతు సంక్షేమ చర్యలు ప్రతి రైతుకు చేరాలని యామ గురప్ప పిలుపునిచ్చారు.రైతులు ఆధునిక సాగు పద్ధతులు , తక్కువ రసాయన వినియోగం , సేంద్రీయ వ్యవసాయం వంటి కొత్త ఆవిష్కరణలను అనుసరించాలని సూచించారు. నీటి వినియోగాన్ని సద్వినియోగం చేసుకుంటూ పంటల లాభదాయకత పెంచే ప్రయత్నాలు చేయాల్సిన అవసరాన్ని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక రైతాంగ పథకాలను సద్వినియోగం చేసుకుంటే రైతు కుటుంబాల జీవన స్థితి మరింత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో మండలం కేంద్రంలోని కూటమి నాయకులు , వ్యవసాయ అధికారులు , రైతులు పాల్గొన్నారు.



# శ్రీ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో షష్టి వేడుకలు..!

**-స్వామివారికి హెూమము, మాల విరమణ కార్యక్రమం.**









**ఆంధ్ర ప్రగతి ఎస్.కొత్తూరు./ పాణ్యం నవంబర్ 26:**
ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు, సుబ్రహ్మణ్యేశ్వర షష్టి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆలయ ఈవో యం. రామక్రిష్ణ, ప్రధాన అర్చకులు నారాయణ స్వామి సిబ్బంది ఆధ్వర్యంలో ఉదయం స్వామివారి జన్మదినం షష్టిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 41 రోజులు మాల ధరించిన మాల దారులు, హెూమము నిర్వహించి మాల విరమణ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, నంద్యాల ఆర్డీవో, నంద్యాల జడ్జి, ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల నాని తదితరులు పాల్గొన్నారు. హాజరైన భక్తులందరికీ ప్రధాన అర్చకులు నారాయణస్వామి అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై భక్తిశ్రద్ధలతో పూజ నిర్వహించుకున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 27 నవంబర్ 2025

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.

**భారత రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ నవంబర్ 26:**
నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయం నందు భారత రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు భారత రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ ఆమోదించి ఇప్పటికీ 76 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందని తద్వారా దేశ ప్రజలందరికీ సమాన హక్కులు దక్కాయన్నారు.అమూల్యమైన రాజ్యాంగం కల్పించిన హక్కులను ఆస్వాదించే ప్రతి ఒక్కరూ బాధ్యతలను గుర్తెరిగి వ్యవహరించాలని. నవ సమాజం, సమ సమాజం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి స్ఫూర్తిని ఇవ్వాలని మరియు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్ అంబేద్కర్ ఆశయ సాధనకోసం అందరూ కృషిచేయాలని, రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ గుర్తుకు తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు డిఎస్పి లు కె.ప్రమోద్, రామంజి నాయక్,మరికొందరు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పసుపు కుంకుమతో పాటు రూ.5 వేలు అందజేత.

**జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున.**



**ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 26:**
మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లి గ్రామంలో జనసేన పార్టీ తరపున నూతన వధువుకు పసుపు కుంకుమలు అందజేసినట్లు జనసేన పార్టీ నాయకులు నల్లబోతుల మల్లికార్జున తెలిపారు.బుధవారం వధువు పసుపు కుంకుమతోపాటు రూ.5 వేలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్లిగారి స్ఫూర్తితో,నిత్యం ప్రజల కోసం వారికి అవసరమైనప్పుడు కుల, మత బేధాలకు అతీతంగా సేవ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు బోనాసి ప్రసాద్, సురేష్ గౌడ్, చిన్న కులాయి,కందుల నరసింహ, వెంకటేష్, మనీ, శ్రీను, ప్రసాద్, నవీన్, వేణు, శశికాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రవల్లిక శివ నాగేంద్రబాబు నూతన దంపతుల వివాహం.



**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల నవంబర్ 26:** సిరివెళ్ల మండల పరిధిలోని కామినేని పల్లె గ్రామానికి చెందిన ప్రవల్లిక శివ నాగేంద్రబాబు యువ దంపతుల వివాహం అత్యంత వైభవంగా జరిగింది. గోవిందపల్లి గ్రామ సమీపంలోని మాధవరెడ్డి ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన వివాహ వేడుకలకు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ప్రముఖులు పెద్దలు తదితలతో పాటు కామినేని పల్లె సర్పంచ్ మెరువ చిన్న నరసింహారెడ్డి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆదర్శ దంపతులుగా జీవనం కొనసాగించాలని మనస్ఫూర్తిగా నూతన దంపతులను ఆశీర్వదించారు. మెరువ చిన్న నరసింహారెడ్డి తోపాటు కమ్మ సుబ్బరాయుడు, నాగేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఐసిడిఎస్ కార్యాలయం లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.



**కర్నూలు నవంబర్ 26, ఆంధ్ర ప్రగతి**
ఈ రోజు " స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ" కార్యాలయం నందు " రాజ్యాంగ దినోత్సవం" వేడుకలను ఘనంగా నిర్వహించటం జరిగింది.... ఈ సందర్భంగా రాజ్యాంగ అమలులో భాగంగా " న్యాయాన్ని, సమానత్వాన్ని, సౌభ్రాతృత్వాన్ని దేశ ప్రజలు పాటించాలని ప్రతిజ్ఞ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సతీశ్ సార్, సురేష్ రెడ్డి సార్, బాలు సార్, డీసీపీయు సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ -1098 సిబ్బంది సుంకన్న మొదలగు వారు పాల్గొన్నారు.

## డిసెంబర్ 6 నాటికి మున్సిపల్ ఆఫీసు ప్రాంగణంలో

# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట జరగాలి.

## ప్రజాసంఘాల అల్టిమేటం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 26:**
76 వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముస్లిం జేఏసి గౌరవ అధ్యక్షులు ఎస్.ఎండి. అబులైస్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి అందరితో రాజ్యాంగ పీఠిక చదివి ప్రమాణం చేయించారు. కన్వీనర్ గా మాల మహానాడు కడియం సాంబశివుడు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామి హింద్ నంద్యాల అధ్యక్షులు అబ్దుల్ సమద్, ఎస్డపిఐ జాల్లా అధ్యక్షులు ఏజాజ్ హుసేన్, మజీద్ ఖాన్, జిల్లెల శ్రీరాములు, మాజి కౌన్సిలర్ అమృతరాజ్, పి.శివకృష్ణ, వనం వెంకటరావు,డా.హరిప్రసాద్, వైనం శ్రీనివాస్, కాంగ్రెస్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి మస్తాన్ ఖాన్, వేల్ఫేర్ పార్టీ అధ్యక్షులు అన్సార్ బాషా, ఏఐఎంఐ పార్టీ నాయకులు సమీర్, అయ్యూబ్,అన్నాను రెడ్డి దేవదాసు, మద్దిలేటి,పి.చెన్నుడు,జీవన్ బాబు,జగదీష్, జీనతుల్ ఖుర్ఆన్ అధ్యక్షులు జకీఉల్లా తదితరులు పాల్గొన్నారు. విగ్రహానికి పూల దండవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా వక్తలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలలో అగ్రగామిగా విరాజిల్లుతోందని, భారత లౌకికత్వ ఆత్మ అయిన రాజ్యాంగాన్ని కాల రాసి మను చరిత్రతో నింపాలని చూస్తున్నారని, పార్లమెంటు భవన ప్రారంభోత్సవానికి ప్రథమ పౌరురాలైన రాష్ట్రపతిని పిలవలేదు, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సాక్షిగా ప్రధాన న్యాయమూర్తి పై చెప్పుతో దాడి జరుగుతుంది. ఇవి లౌకిక ప్రియులకు కలిచివేసాయి. భారత రాజ్యాంగంంలో మూడు భాగాల్లో మానవ హక్కుల కాపాడుతున్నాయని, 32వ ఆర్టికల్ రాజ్యాంగం ఆత్మగా, 42వ ఆర్టికల్ మిని రాజ్యాంగంగా విరాజిల్లుతోంది అన్నారు. పౌరుల స్వేచ్ఛా, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం మన రాజ్యాంగ ఆభరణాలని, అలాంటి ఉత్తమ రాజ్యాంగం కాపాడుటకు కట్టుబడి ఉన్నాం అన్నారు.
నంద్యాలలో వాగ్దానం చేసిన రాజకీయనాయకులు, ప్రభుత్వ అధికారులు డిసెంబర్ 6, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి నాటికి మున్సిపల్ ఆఫీసు ప్రాంగణంలో ఏర్పాటు చేయకపోతే ప్రజాసంఘాలే ప్రతిష్ఠిచుకుటాయని ఐక్యవేదిక అల్టిమేటం ఇచ్చింది.

## సునీత ఒకేషనల్ జూనియర్ కళాశాల నందు

# ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు.

**- విద్యార్థులతో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి పూలమాలలతో ఘనంగా నివాళులు.**

**- అర్పించిన డెమొక్రటిక్ విద్యార్థి యువజన సంఘం, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 26:**
నంద్యాల పట్టణం లోని ఆర్కే కలర్ ల్యాబ్ దగ్గర ఉన్న సునీత ఒకేషనల్ జూనియర్ కళాశాల నందు 76 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను డా.బాబా సాహెబ్ అంబేద్కర్ పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా డెమొక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్.రియాజ్,నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నాగసారి సుంకన్న మాట్లాడుతూ.. మన దేశ రాజ్యాంగం ప్రపంచంలో కెల్ల అతిపెద్ద రాజ్యాంగమని,విద్యార్థులు యువకులు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని, యువత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగితే సమాజంలో జరుగుతున్న అసమానతలను, అన్యాయాలను,అక్రమాలను రాజ్యాంగ బద్దంగా చట్ట రూపంలో వాటిని తిప్పి కొట్టే అవకాశం ఉందని, ప్రతి ఒక విద్యార్థి ప్రాథమిక హక్కులు ప్రాథమిక విధులు గురించి అవగాహన కలిగి ఉండాలని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం గురించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ముఖ్యమైన ఆర్టికల్స్ మరియు సెక్షన్ లను విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో ఒక సబ్జెక్టుగా చేరిస్తే విద్యార్థులకు చట్టంపై అవగాహన పెరుగుతుందని, డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధివిధానాలను విద్యార్థులు,యువత అలవర్చుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సునీత ఒకేషనల్ జూనియర్ కళాశాల ఇన్చార్జ్ సుశీల మేడం, ఉపాధ్యాయులు విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నంద్యాల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 26:**
నవంబర్ 26, 1949 భారత జాతీయ చరిత్రలో ఇది సాధారణ రోజు కాదు. ఈ రోజునే భారత రాజ్యాంగ పరిషత్ మన రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించి, ప్రజాస్వామ్య భారత్ యొక్క పునాది శిలను ప్రతిష్ఠించింది. రాజ్యాంగం జనవరి 26, 1950న అమల్లోకి వచ్చినప్పటికీ, దేశపు పాలనా నిర్మాణం, అధికార%–%బాధ్యతల సమతౌల్యం, హక్కులు%–% కర్తవ్యాల తత్వశాస్త్రం అన్నీ నవంబర్ 26నే నిర్ణయించబడ్డాయి. అందుకే ఈ తేదీ భారత ప్రజాస్వామ్య ఆవిర్భావ దినంగా గౌరవం పొందింది భారత రాజ్యాంగం ఏ విధంగా రూపుదిద్దుకున్నది
మన రాజ్యాంగం కేవలం చట్టాల సమాహారం కాదు అత్యంత లోతైన, ప్రజాస్వామ్య చర్చా సంస్కృతి ద్వారా సాధించిన ఫలితం. 1946 డిసెంబర్ 9న రాజ్యాంగ పరిషత్ ప్రయాణం ప్రారంభమై, దాదాపు మూడు సంవత్సరాల్లో 166 కీలక సమావేశాలు నిర్వహించి, ప్రపంచంలో ఎక్కడా కనిపించని స్థాయిలో విశ్లేషణాత్మక చర్చలతో ఈ మహత్తర గ్రంథం రూపుదిద్దుకుంది.
డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రధాన రూపశిల్పి గా ఈ కమిటీకి అధ్యక్షత వహించారు. డా. అంబేద్కర్‌తో పాటు కమిటీలోని సభ్యులందరి మేధాశక్తి, సమిష్టి కృషి, ప్రజాస్వామ్య విశ్వాసం ఇవన్నీ మన రాజ్యాంగాన్ని ప్రపంచంలో అత్యుత్తమ ప్రజాస్వామ్య దస్తావేజుగా నిలబెట్టాయి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కీలక ఉపదేశం
?రాజ్యాంగం ఆమోదం సందర్భంగా అంబేద్కర్ చేసిన చారిత్రక ప్రసంగం, దేశాన్ని జాగృతం చేసే మూడు తీవ్ర హెచ్చరికలు చేసింది ఇవి ఈరోజు కూడా దేశానికి మార్గదర్శనంగా నిలుస్తున్నాయి
సామాజిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం స్థిరంగా నిలబడదు ?ఆర్థిక, సామాజిక అసమానతలు దేశ సమగ్రతను విభజిస్తాయి.
భావోద్వేగాలకు లోబడి రాజ్యాంగ మార్గాన్ని విడిచిపెడితే దేశం ప్రమాదంలో పడుతుంది ?ఈ ఉపదేశాలు రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, మన ప్రవర్తనకు, పరిపాలనకు, రాజకీయ సంస్కృతికి మూలదిక్సూచి అని స్పష్టంగా అర్థమవుతుంది రాజ్యాంగపు మౌలిక సిద్ధాంతాలు జాతి నిర్మాణానికి పునాది ఆలోచన, భావవ్యక్తీకరణ, విశ్వాసం, అవకాశాలలో స్వేచ్ఛ సమానత %డ% సామాజిక న్యాయం అణగారినవారిని పైకి తీసుకువచ్చే న్యాయం.చట్ట పాలన చట్టానికి ఎవరూ అతీతులు కారనే శాశ్వత సూత్రం.నైతిక పాలన చట్ట అక్షరంతో పాటు దాని స్ఫూర్తిని ఆచరించడం.
భిన్నత్వంలో ఏకత్వం భారతదేశాన్ని కలిపి ఉంచిన మహా శక్తి రాజ్యాంగ స్ఫూర్తిని ఆచరణలో ఉండాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. న్యాయస్థానాలది.?ఈ విలువలను నిరంతరం సజీవంగా ఉంచే బృహత్తర బాధ్యత ఆ వ్యవస్థల్లో ఉన్న మనందరిది ముఖ్యంగా ప్రజా సేవలో ఉన్న అధికారులది.ఈ విలువలను నిరంతరం సజీవంగా ఉంచే బాధ్యత మనందరిది ముఖ్యంగా ప్రజా సేవలో ఉన్న అధికారులది.ప్రతి నిర్ణయం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రజల ప్రయోజనాలను ముందుంచేలా ఉండాలి.
ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అవరోధం లేకుండా చేరేలా చూడటం మా విధుల్లో ప్రధాన ధర్మం సమాజంలో ఎక్కడ అన్యాయం, వివక్ష, ద్వేషం కనిపించినా మనం ధర్మరక్షకులుగా నిలబడాలి.
యువతకు రాజ్యాంగ విలువలు, హక్కులు, కర్తవ్యాలు బోధించడం శాశ్వత ప్రజాస్వామ్య నిర్మాణానికి అవసరం సంవిధాన్ దివస్ మన రాజ్యపాలన మూలధారాలను, మన నిబద్ధతను, మన ధ్యేయాన్ని స్మరింపజేసే ఆత్మపరిశీలనా దినం. భారతదేశాన్ని న్యాయం, సమానత్వం, శాంతియుత సామరస్యంతో ముందుకు నడిపించేందుకు మనం రాజ్యాంగ స్ఫూర్తికి సమర్పణ భావంతో పనిచేయాలని సంకల్పించే రోజు ఈ సంవిధాన్ దివస్, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు ఉపాధ్యక్షులు చబోలి సలాం, పటాన్ భాష, శ్రీశైలం నియోజకవర్గం కన్వీనర్ జజ్జన రవిబాబు, మైనారిటీ సీనియర్ నాయకులు మహమ్మద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాల్సిందే.!

## ఆదాని అంబానీ కార్పొరేట్ల సేవలో నరేంద్ర మోడీ.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 26:** కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలు, లేబర్ కోడ్స్ అమలు కోసం తెచ్చిన నోటిఫికేషన్ ను వెనక్కి తీసుకోవాలని దేశ వ్యాప్తంగా 11 కేంద్ర కార్మిక సంఘాల జాతీయ సమితి.... ఇచ్చిన పిలుపుమేరకు నంద్యాల జిల్లా కేంద్రంలోని నూనెపల్లె ఫ్లై ఓవర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ధర్నా కార్యక్రమం ఏఐటీయూసీ, సిఐటియు పట్టణ కార్యదర్శులు డి శ్రీనివాసులు గౌస్ అధ్యక్షతన నిర్వహించారు. ధర్నా అనంతరం డిఆర్ వో రాము నాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సుంకయ్య మాట్లాడుతూ దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో సంవత్సరానికి 200 పని దినాలు కల్పించాలని, రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో చట్టం చేయాలంటే పార్లమెంట్లో చర్చ జరిగి సభ్యుల ఆమోదంతోనే చట్టం తేవాలన్నారు. కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కరోనా సమయంలో పార్లమెంటు సభ్యుల ఆమోదం లేకుండానే కెబినెట్ ఆమోదంతోనే చట్టం చేసిందన్నారు. కార్మిక సంఘాల తో కానీ మేధావులతో గాని ఎలాంటి చర్చలు జరపకుండానే కార్పొరేట్లకు వారిచ్చే కమిషన్ల కోసం కార్మిక వ్యతిరేక చట్టాలు తెచ్చారన్నారు. నవంబర్ నెల 22వ తేదీ నుండి కార్మిక వర్గానికి వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చారన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్స్ వల్ల కార్మికులు యూనియన్లు ఏర్పాటు చేసుకోవడం చాలా కష్టమైందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశం మేరకు సమాన పనికి సమాన వేతనం ఎందుకు అమలు చేయలేదన్నారు. గతంలో కార్మికులు సమ్మె చేయాలంటే 14 రోజుల ముందు సమ్మె నోటీస్తే సరిపోయేదన్నారు. కానీ ప్రస్తుతం తీసుకొచ్చి నల్ల చట్టాల వల్ల కార్మికులు సమ్మె చేయడానికి యాజమాన్యానికి 60 రోజుల ముందు సమ్మె నోటీసుయివ్వలన్నారు. కార్మికులకు ఎలాంటి వేతనాలు పెంపు లేకుండా కార్మికులు సమ్మె చేయడానికి యాజమాన్యానికి ఇష్టం లేకపోతే కార్మిక సంఘం రద్దు చేసే అధికారం యాజమానానికి ఇచ్చిందన్నారు. కార్మిక, లేబర్ కోడ్స్ ను 44 సంక్షేమ చట్టాలలో 29 చట్టాలను యధావిధిగా అమలు చేయాలన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి తెచ్చుకున్న 44 చట్టాలను యధావిధిగా కొనసాగించాలన్నారు.

దేశంలోని ఖనిజ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టడం కోసం అడవులలోని మావోయిస్టులను భుటకపు ఎన్కొంటర్ల పేరుతో చంపి వేస్తుందన్నారు.

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ 2014 నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచారానికి దేశంలోని కార్పొరేటర్ శక్తులు 30 వేల కోట్ల రూపాయలు ప్రచార నిమిత్తం ఖర్చు పెట్టారన్నారు. అందుకోసం ప్రధాని నరేంద్ర మోడీ కార్పొరేట్లకు 26 లక్షల కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలను మాఫీ చేశారన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అంబానీ ఆదాని కంపెనీలకు కోర్టులో విమానాశ్రయాలు సముద్ర తీరాలను రోడ్డు మార్గాలను దారదత్తం చేస్తుందన్నారు. కార్మికుల 8 గంటల పని విధానాన్ని 12 గంటల పని విధానం గా మార్చడం చాలా దుర్మార్గం అన్నారు.

ఐ ఎఫ్ టి యు నాయకుడు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అమిత్ షాలు తామె దొరలమని మావోయిస్టుల అడ్డు తొలగించి అడవులలోని ఖనిజ వనరులను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేసేందుకు భుటకపు ఎన్కొంటర్ల పేరుతో అరాచక పాలన సాగిస్తున్నారు.

మహిళా కార్మికులకు కార్మికులకు కనీస వసతులు కల్పించకుండా 12 గంటల పని విధానాన్ని అమలు చేయడం దుర్మార్గమైన పాలన అన్నారు.ఎస్ బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు సాధించి తెచ్చుకున్న 44 సంక్షేమ చట్టాలను నాలుగు చట్టాలుగా తేవడం దుర్మార్గమన్నారు. దేశంలోని ప్రజలు నిత్యవసర ధరల పెరుగుదలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ధరలు తగ్గించమంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదన్నారు. దేశంలో సిమెంటు ఇనుము రేట్లు విపరీతంగా పెరిగితే వాటి ధరలు తగ్గించకుండా జిఎస్టి రేట్లు తగ్గించామని సంకలు గుద్దుకుంటున్నారన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఆర్మీ జవాన్లపై వామ్మో దాడు జరుగుతున్నాయన్నారు. యూపీఏ ఒకటవ ప్రభుత్వం హయాంలో జాతీయ ఉపాధి హామీ పథకం వచ్చిందంటే అవి కార్మిక వ్యవసాయ సంఘాల ఫలితమే అన్నారు.

వ్యవసాయ సంఘం అధ్యక్షులు...... మాట్లాడుతూ 2020 సంవత్సరంలో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీలో చేపట్టిన 14 నెలల ధర్నాలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతుల వ్యవసాయ రుణమాఫీ చేయాలని చేపట్టిన ధర్నా కార్యక్రమంలో 70 మంది రైతులు మరణించారన్నారు.

2021 వ సంవత్సరం డిసెంబర్ నెల 9వ తేదీన రైతులకు నరేంద్ర మోడీ రాత వ్రాతములకముగా రాసిచ్చిన హామీ ఏమైందని ఈ సందర్భంగా ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన పంట మద్దతు ధరకు దలార్లు కొనుగోలు చేయలేదన్నారు. 2014 సంవత్సరంలో మోడీ రైతుల ఆదాయాన్ని పెంపొందిస్తామన్నారు ఆ హామీ ఏమైంది అన్నారు. దేశంలోని కార్పొరేట్ శక్తులకు నరేంద్ర మోడీ ప్రభుత్వం 26 లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందన్నారు. మరి రైతులకు రెండు లక్షల రూపాయలు రైతు రుణమాఫీ చేయడం లేదన్నారు.

రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు వరి పంటను పండించోదన్నారు బియ్యం తింటే క్యాన్సర్ వస్తుందని చంద్రబాబు నాయుడు అంటున్నారు అన్నారు మరి చంద్రబాబు నాయుడు ఏ యూనివర్సిటీ డాక్టర్ కోడ్ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు జి అబ్బాస్ ఎలమంద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఓబులేసు నంద్యాల మున్సిపల్ యూనియన్ నాయకులు ప్రతాప్ రంజిత్ శివరాముడు మస్తాన్ బనగానపల్లె ఐఐటియుసి నాయకులు కుల్లాయి స్వామి కొలిమిగుండ్ల ఏఐటిసి నాయకులు మహేష్ కోయిలకుంట్ల నాయకులు రామాంజనేయులు ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వేదవతి నాయకురాలు మహాలక్ష్మి లక్ష్మీదేవి ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు అనంతయ్య రమణారెడ్డి రైతు సంఘం నాయకులు భాస్కర్ సుబ్బారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హరి సామెల్ సిఐటియు నాయకులు లక్ష్మణ వెంకట లింగం సిఐటియు జిల్లా అధ్యక్షులు యేసు రత్నం రైతు సంఘం రామచంద్రుడు రాజశేఖర్ నరసింహ ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు అహ్మద్ నాయకులు చౌడప్ప, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలి.

**కోట్లాది కార్మిక కుటుంబాలను చీకటి పాలు చేసే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి.**




**ఆంధ్ర ప్రగతి డోన్ నవంబర్ 26:** కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వాలు కార్మిక కర్షక ఉద్యోగ ఉపాధ్యాయ ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని కోట్లాది కార్మిక కుటుంబాలను చీకటి పాలు చేసే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.మాణిక్యం శెట్టి,

టి.శివరాం,పట్టణ ఉపాధ్యక్షులు నక్కి శ్రీకాంత్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం స్థానిక బేతంచర్ల సర్కిల్ రోడ్డులో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 50 కోట్ల కార్మిక కుటుంబాల జీవితాలను చీకటి పాలు చేసే లేబర్ కోడ్స్ అమలు కోసం కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే గాక ఇది స్వాతంత్రం తరువాత కార్మిక వర్గ ప్రయోజనార్థం చేపట్టిన సంస్కరణలలో భాగమని నరేంద్ర మోడీ మాయమాటలతో ఎక్స్ లో పోస్ట్ చేయడం సిగ్గుచేటు అన్నారు.ఈ చీకటి చట్టాల అమలు బడా పెట్టుబడిదారీ వర్గాలకు వరం లాంటిదని కార్మిక వర్గానికి శాపం లాంటిదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పుడున్న 44 కార్మిక చట్టాలు కల్పిస్తున్న కనీస సౌకర్యాలు,హక్కులను సైతం అధికారికంగా కాల రాయడమేనని పారిశ్రామిక కార్పొరేట్ వర్గాల దాడికి శ్రామిక కార్మిక వర్గాలను బలి పశువులు చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రపంచ కార్మికులు ఏకమై సాధించుకున్న 8 గంటల పని విధానం ప్రపంచవ్యాప్తంగా అమలులో ఉన్నదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మాత్రం మోడీ చెప్పిందే తడవుగా 8 గంటల పని విధానాన్ని కాలరాసి 13 గంటల పని విధానాన్ని అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానించడం కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా వేతనాలను పెంచకుండా ఇచ్చిందే తీసుకోవాలనడం సమ్మె చేసే హక్కు లేకుండా యూనియన్ పెట్టుకోవాలంటే లేనిపోని షరతులను పెట్టి కార్మికులను కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి కార్మికులను నయా బానిసలుగా చేస్తూ పెట్టుబడిదారీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధానాలను అవలంబించడం లాంటి మోడీ బాబు చర్యలను సిఐటియుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.కరోనా కంటే ముందే వేజ్ కోడ్ ను పార్లమెంట్ ఆమోదించిందని మరో మూడింటిని కరోనా టైంలో ఆమోదించిందని వీటిని వ్యతిరేకిస్తూ గత ఏడు సంవత్సరాల నుండి వరుసగా సార్వత్రిక సమ్మెలతో సహా భారత కార్మిక వర్గం అనేక రకాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో వాటి అమలుకు సాహసించని కేంద్ర ప్రభుత్వం అదును చూసి బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే అమలుకు నిర్ణయించడం మోడీ కుటీలత్వానికి నిదర్శనం అన్నారు.మరోవైపు ప్రభుత్వ సంస్థలను కారు చౌకగా తనకు కావలసిన అదాని అంబానీ లకు కట్టబెట్టడం రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయలేకపోవడం లాంటి చర్యలతో నరేంద్ర మోడీ చంద్రబాబు నాయుడు కార్మిక కర్షక ఉద్యోగ ప్రజా ద్రోహులుగా భారత చరిత్రలో నిలిచిపోతారని ఇప్పటికైనా ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని లేనియెడల రాబోవు కాలంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలకు కార్మికులు కర్షకులు ఉద్యోగులు ప్రజలే సరైన సమయంలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లయ్య,శ్రీను, రంగడు,నాగరాజు,మహేష్,మద్దయ్య,సూరన్న,తిమ్మయ్య, బాలు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ప్రశాంతంగా జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం.

**...40 అజెండా అంశాలలో రెండు అంశాలు రద్దు.**

**...ప్రజా సమస్యలపై దృష్టిపెట్టాలని కౌన్సిల్ సబ్యులు పిలుపు.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 26:** నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం ప్రశాంతంగా జరిగింది.మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్మెన్ మాబున్నిసా అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిల్ లో అజెండాలో 40 అంశాలు లో రెండు అంశాలు రద్దు చేశారు.ఈ సందర్భంగా కో అప్షన్ మెంబర్ సుబ్రమణ్యం మాట్లాడుతూ కాళహస్తి కి చెందిన వారికి స్వచ్ఛ సర్వేక్షణ పోర్టల్ పై ఆరునెలల కాలానికి అనుమతుల పై పూర్తి వివరాలు తెలపాలని కోరారు.వారికున్న అనుభవం,ఎక్కడ చేశారు అన్ని వివరాలు తెలపాలని గతంలో ఇలా ఎప్పుడూ చేయలేదని కౌన్సిల్ దృష్టికి తెచ్చారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజనీర్ గురప్ప యాదవ్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా మెప్మా,ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్,శానిటేషన్ పై గతంలో తిరుపతి తో పాటు పలు మున్సిపాలిటీల్లో చేసిన అనుభవం ఉందన్నారు.ఆరునెలల పనితీరు ఆధారంగా పొడిగిస్తామని అన్నారు.సి.బిల్లు లు కౌన్సిల్ దృష్టికి తీసుకొని రాకుండా ఇష్టానుసారం చేస్తున్నారని అధికారులపై చైర్మెన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.వాహనాల డీజిల్,మరమ్మతుల పూర్తి వివరాలు అందించాలని అంత వరకు వీటికి సంబంధించిన అంశాలు రద్దు చేస్తున్నట్టు పేర్కొన్నారు.అనంతరం కౌన్సిల్ సబ్యులు మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని కోరారు.కౌన్సిల్ జరుగుతున్న సమయంలో కౌన్సిల్ హాలులోకి ఎమ్మార్పీఎస్ నాయకులు కోలా కళ్యాణ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.రాజ్యంగా నిర్మాత బి.అర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటులో జరిగిన జ్యాప్యాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటులో నిర్లక్షం వహిస్తున్న అధికారులపై ఎస్సీ,ఎస్టీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని చైర్మెన్ కు వినతి పత్రం అందించారు.మున్సిపల్ కార్యాలయంలో నిధులు లేవని చెపితే సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తామని అన్నారు.చైర్మెన్ స్పందిస్తూ వెంటనే విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఏజెన్సీ ఉద్యోగికి గాయాలు



**మహానంది, నవంబర్ 26, ఆంధ్ర ప్రగతి**మహానంది దేవస్థానంలోని ఏజెన్సీ విభాగంలో పనిచేస్తున్న గోపవరం గ్రామానికి చెందిన కుమార్ రోడ్డు ప్రమాదంలో మంగళవారం రాత్రి గాయపడ్డాడు. విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా మహానంది సమీపంలోని జినశంకర తపోవనం దగ్గర రోడ్డుపై ముళ్ల ఏదు అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి కింద పడ్డాడు. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించడంతో చికిత్స నిమిత్తం నంద్యాల ఆసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రమాదంలో కుమార్ కాలు విరగడంతో ఆపరేషన్ అవసరమని వైద్యులు చెప్పారని కుటుంబ సభ్యులు చెప్పారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికారులపై

# ఆగ్రహం వ్యక్తం చేసిన మున్సిపల్ చైర్మన్.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 26:** నంద్యాల పట్టణంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం చైర్ పర్సన్ మాబున్నిసా అధ్యక్షతన, ఎమ్ ఈ గురప్పయాదవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం 40 అంశాలతో కూడిన అజెండాను కౌన్సిల్ సభ్యులకు చదివి వినిపించారు.రెండు అంశాలపై సభ్యుల మధ్య తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకోవడంతో వాటిని రద్దు చేస్తూ, మిగిలిన 38 అంశాలకు సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.మున్సిపాలిటీ పరిధిలో వాహనాల నిర్వహణపై జరుగుతున్న ఖర్చుల వివరాలను తప్పనిసరిగా సభా దృష్టికి తీసుకురావాలని చైర్ పర్సన్ మాబున్నిసా ఆదేశించారు. వాహనాల వినియోగం, ఖర్చుల వివరాలపై స్పష్టత ఇవ్వాలని, ప్రజలకు పారదర్శకంగా కనిపించేలా పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను హెచ్చరించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు.అలాగే నీటి కొలాయి పన్నులు అధికంగా వసూలు చేస్తున్నారని కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్ సభా దృష్టికి తీసుకురాగానే చైర్ పర్సన్ తీవ్రంగా మండిపడ్డారు. ఇంజనీరింగ్ అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్న పిట్టర్లకు ముందుగా నోటీసులు జారీ చేసి, అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తే సహించబోమని హెచ్చరించారు.సచివాలయాలలో సిబ్బంది లేమితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్లు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని చైర్ పర్సన్ మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. అలాగే బొగ్గు లైన్ ప్రాంతవాసులకు గతంలో ఇచ్చిన పట్టాల ప్రకారం స్థలాలు చూపించి సమస్యను త్వరగా పరిష్కరించాలని సూచించారు.చిన్న ఆసుపత్రిలో సిబ్బంది కొరత వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ్యులు వాపోగా, అక్కడ కూడా తక్షణమే సిబ్బంది నియామకాలు చేపట్టాలని చైర్ పర్సన్ స్పష్టం చేశారు.

కౌన్సిలర్లు లేవనెత్తిన వివిధ సమస్యలపై చైర్ పర్సన్ మాబున్నిసా, ఎమ్ ఈ గురప్పయాదవ్ వివరంగా స్పందించారు. సమావేశం మొత్తం సజావుగా కొనసాగింది.ఈ సమావేశంలో ఎమ్ ఈ గురప్పయాదవ్, డీఈలు నాగభూషణ్ రెడ్డి, పవన్ కుమార్, రసూల్, శానిటేషన్ సూపర్‌వైజర్ మురళీధర్, ఇన్ స్పెక్టర్లు లక్ష్మీనారాయణ, శివ ప్రసాద్ రెడ్డి, రెవెన్యూ అధికారి వెంకటరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి నాయక్, రెజ్వాన తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 27 నవంబర్ 2025

# సంక్రాంతి వరకు ఆప్కో వస్త్రాలపై రిబేటు

అమరావతి,**నవంబర్ 26, ఆంధ్ర ప్రగతి:** రాష్ట్ర ప్రజలకు ఆప్కో షోరూమ్‌లలో చేనేత వస్త్రాలపై 40 శాతం రాయితీని సంక్రాంతి వరకూ అమలు చేయనున్నట్లు చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. దసరా, దీపావళి పండగల నేపథ్యంలో ప్రవేశపెట్టిన రాయితీని ప్రజలు, వినియోగదారుల నుంచి వచ్చిన స్పందన నేపథ్యంలో సక్రాంతి వరకూ కొనసాగించాలని నిర్ణయించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయితీ అమ్మకాలతో ప్రజలకు చేనేత వస్త్రాలను మరింత చేరువ చేసే అవకాశం కలుగుతుందన్నారు. అలాగే వస్త్రాల విక్రయాల పెరుగుదలతో నేతన్నలకు ఆర్థిక భరోసాతో కూడిన ఉపాధి లభిస్తుందని తెలిపారు. రాయితీ ఇవ్వడానికి ముందు రాష్ట్ర వ్యాప్తంగా ఆప్కో షోరూమ్‌లలో రోజుకు సరాసరి రూ.3 లక్షలు చొప్పున విక్రయాలు జరిగేవని, రాయితీ ఇవ్వడంతో ప్రస్తుతం రూ.9 లక్షలకు పెరిగినట్లు మంత్రి పేర్కొన్నారు.

# అత్తింటి వేధింపులకు అల్లుడు బలి..!

హైదరాబాద్, **నవంబర్ 26, ఆంధ్ర ప్రగతి**

భార్య కాపురానికి రాకపోవడంతో పాటు అత్తింటి నుంచి వేధింపులు ఎదురవడంతో ఆత్మ హత్యాయత్నానికి ప్రయత్నించిన అల్లుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ ఘటన మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది..బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్ జగద్గిరిగుట్టకు చెందిన హరిప్రసాద్ (32)కు జగిత్యాల జిల్లా మెట్పల్లికి చెందిన పూజతో సుమారు మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి రెండేళ్ల కూతురు ఉంది. అయితే వివాహం అయినప్పటినుంచి వేరు కాపురం పెట్టాలని భార్య, అత్తమామలు హరి ప్రసాద్‌పై ఒత్తిడి తెచ్చారు. కాగా ఈ విషయంలో దంపతులిద్దరి మధ్య గొడవలు కావడంతో, తరచూ కూతురును తీసుకొని పూజ తన పుట్టింటికి వెళ్లిపోయేది. ఈ క్రమంలోనే ఈ నెల 2న పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించగా .. అక్కడ అందరి ముందు తన కుమారుడిని దుర్భాషలాడి, విషం తాగి ఆత్మహత్య చేసుకోవాలని తన కుమారుడ్ని రెచ్చగొట్టారని హరిప్రసాద్ తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు. పంచాయితీ అనంతరం పూజ కుమార్తెను తీసుకుని వెల్దుర్తిలో నివాసముంటున్న తల్లిదండ్రుల వద్దకు వెళ్లింది. ఈ క్ర మంలో హరిప్రసాద్ ఈ నెల 18న వెల్దుర్తిలోని అత్తారింటిముందు పురుగులమందు తాగాడు. చుట్టుపక్కల వారి సాయంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. తన కుమారుడి మృతికి అతని భార్య పూజ, అత్తమామలు వరలక్ష్మి, కిషన్‌తో పాటు బంధువులు రామాంజనేయులు, కిరణ్, శ్రీవాణిలు కారణమంటూ మృతుడి తండ్రి మల్లేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

..

# వాయుగుండంగా మారిన తీవ్ర అల్పపీడనం

## పశ్చిమ -వాయువ్య దిశగా పయనం

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్ష సూచన

హైదరాబాద్, **నవంబర్ 26, ఆంధ్ర ప్రగతి** తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారింది. రానున్న 24 గంటల్లో పశ్చిమ%-%వాయువ్య దిశలో కదిలి మరింతగా బలపడనుంది. మధ్య బంగాళాఖాతానికి చేరే క్రమంలో బలహీనపడనుంది. అటు బుధ, గురువారాల్లో వాయుగుండం దిశపై మరింత స్పష్టత లభించే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే శ్రీలంక%-%నైరుతి బంగాళాఖాతం పరిసరాల్లో మరొక అల్పపీడనం ఏర్పడింది. బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. తర్వాతి 24 గంటల్లో ఇది కూడా వాయుగుండంగా బలపడే ఛాన్స్ ఉందన్నారు. రెండు వాయుగుండాలు ఉత్తర తమిళనాడు తీరం దిశగా కదలనున్నాయని అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత కోస్తాంధ్ర వైపునకు చేరుకుని బలహీనపడనున్నాయి. నవంబర్ 30, డిసెంబర్ 1న తెలంగాణలో అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.మరోవైపు వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో చలి తగ్గింది. మెదక్‌లో 13.8 డిగ్రీలు, పటాన్ చెరువులో 14.4 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 14.7 డిగ్రీలు, హయత్ నగర్‌లో 15 డిగ్రీలు, రాజేంద్రనగర్‌లో 17 డిగ్రీలు, హనుమకొండలో 17.5 డిగ్రీలు, రామగుండంలో 17.5 డిగ్రీలు, నిజామాబాద్‌లో 17.6 డిగ్రీలు, దుండిగల్‌లో 17.7 డిగ్రీలు, నల్లగొండలో 18.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 18.2 డిగ్రీలు, హకింపేట్‌లో 18.7 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 19.1 డిగ్రీలు, ఖమ్మంలో 20.4 డిగ్రీలు, భద్రాచలంలో 20.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఏపీపై కూడా వాయుగుండం ప్రభావం పడనుంది. రేపటి నుంచి మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్లరాదని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. సముద్రంలో వేటకు వెళ్లినవారు వెంటనే తిరిగి ఒడ్డుకి రావాలని సూచించింది. వాతావరణ ప్రభావంతో నవంబర్ 29 %-% డిసెంబర్ 2 వరకు కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురుస్తాయంది. రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలంది.

# కర్నూలులో మూడు రోజుల ఏటీ ఎల్ వర్క్‌షాప్ విజయవంతం

**కర్నూలు నవంబర్ 26, ఆంధ్ర ప్రగతి**



కర్నూలు జిల్లా విద్యా అధికారి ఎస్ .స్యామ్యూల్ పాల్ ఆదేశాల మేరకు, అటల్ ఇన్నోవేషన్ మిషన్ ( ఏఐఎం%-%నీతి ఆయోగ్), సమగ్ర శిక్ష మరియు విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన జిల్లా స్థాయి అటల్ టింకరింగ్ ల్యాబ్ (ఏటీఎల్) మూడు రోజుల వర్క్‌షాప్ విజయవంతంగా పూర్తయింది. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమం కర్నూలు జి జి హెచ్ హై స్కూల్, కింగ్స్ మార్కెట్‌లో జరిగింది. కార్యక్రమానికి సాంకేతిక భాగస్వామ్యంగా హైదరాబాద్‌కు చెందిన సివ్‌ట్రానిక్స్ సంస్థ సేవలు అందించింది.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ ఎస్. స్యామ్యూల్ పాల్ శిక్షణ పూర్తిచేసుకున్న హెడ్‌మాస్టర్లు, టీచర్లకు సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, " ఏఐఎం, సమగ్ర శిక్ష, విద్యాశాఖ కలిసి ఏటిఎల్ ల్యాబ్‌లు ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సమస్య పరిష్కార నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచనలను పెంపొందిస్తున్నాయి. ఈ శిక్షణ టీచర్లు విద్యార్థులను టెక్నాలజీ ఆధారిత భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే సామర్థ్యాన్ని పెంచుతుంది" అని తెలిపారు.కార్యక్రమంలో కర్నూలు రూరల్ ఎంఈఓ శ్రీమతి ఈశ్వరమ్మ బాయి, అర్బన్ ఎంఈఓ శ్రీ అబ్దుల్ రెహ్మాన్, డిసిఓ శ్రీమతి రంగమ్మ, హబ్ ఏటిఎల్ ఇన్‌చార్జ్ శ్రీమతి అనిత పాల్గొన్నారు. వీరు గ్రామీణ మరియు పట్టణ ఏటిఎల్ ల్యాబ్‌ల ప్రాముఖ్యత, విద్యార్థుల్లో ఇన్నోవేషన్ భావన పెంపు, ఏటిఎల్ కార్యకలాపాల సమయపాలన, హబ్ స్థాయి మెంటరింగ్ గురించి వివరించారు.మూడు రోజుల ఈ శిక్షణలో ఏటీఎల్ ల్యాబ్ నిర్వహణ, విద్యార్థుల ప్రాజెక్టుల రూపకల్పన, భద్రతా ప్రమాణాలు, ఎలక్ట్రానిక్ కిట్ల వినియోగం, ఏటిఎల్ డాక్యుమెంటేషన్, ప్రాజెక్ట్ ఆధారిత నేర్పు వంటి అంశాలపై లోతైన శిక్షణ అందించబడింది. సివ్‌ట్రానిక్స్ సంస్థ ప్రాక్టికల్ డెమోలు, నమూనా ప్రాజెక్టులు, సాంకేతిక మద్దతు అందించింది.ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణ బృందం, ఏటిఎల్ ఇన్‌చార్జీలు, హెడ్‌మాస్టర్లు మరియు టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీ సంకల్ప్ ఒలింపిడ్ స్కూల్ లో విద్యా యాత్ర..!










**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 26:**

శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్, బాలాజీ కాంప్లెక్స్ వారు విద్యార్థులకు సమాచారంతో కూడిన విద్యా యాత్రను నిర్వహించారు. ఈ ప్రయాణం మహానంది, నంద్యాల సమీపంలో ఉన్న వై.ఎస్.ఆర్ హార్టికల్చర్ విశ్వవిద్యాలయంకి జరిగింది. విశ్వవిద్యాలయ అధికారులు పిల్లలను ఎంతో ప్రేమతో స్వాగతించారు. అనంతరం వారు ఆకర్షణీయమైన పీపీటీల ద్వారా మనకు మేలు చేసే కీటకాలు, హానికర కీటకాలు, అవి మనకు మరియు మొక్కలకు కలిగించే ప్రభావాల గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే వివిధ రకాల మట్టులు, వాటి లక్షణాలు, ఏ మొక్క ఏ రకం నేలలో బాగా పెరుగుతుందో కూడా అర్థమయ్యేలా తెలియజేశారు.

తర్వాత విద్యార్థులను వ్యవసాయ భూములకు తీసుకెళ్లి, అక్కడ ఉల్లిపాయ, సీతాఫలం, జామ వంటి పంటలు ఎలా పెరుగుతాయి, వాటి అంకురోత్పత్తి (జర్మినేషన్) ప్రక్రియ ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా చూపించారు. ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ ఈ అనుభవం పిల్లల్లో ఎంతో ఉత్సాహాన్ని కలిగించింది.

ఈ మంచి అవకాశాన్ని కల్పించినందుకు విశ్వవిద్యాలయ వర్గాల అతిథి సత్కారానికి పాఠశాల నిర్వహణ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది.











# అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**రోడ్డుప్రమాదాలు, సైబర్ క్రైమ్ మొదలగు వాటిపై విస్తృత అవగాహన కల్పించాలి**

**ప్రాపర్టీ కేసులలో రికవరీ శాతం పెంచాలి శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయండి**

**జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిరహించిన జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షోరాణ్**





**నంద్యాల క్రైం, నవంబర్ 26, ఆంధ్ర ప్రగతి**

పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు బుధవారం జిల్లా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షోరాణ్ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణ కొరకు తీసుకోవలసిన చర్యలపై ప్రాధాన్యత క్రమంలో వివరించడం జరిగింది. ప్రస్తుతం నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి వివరాలు, పురోగతిపై ఆరా తీసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి,నేరాల నియంత్రణతో పాటు నేరస్థులను పట్టుకోవాలని జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా సీసీటీఎన్ఎస్లో ఎప్పటికప్పుడు పొందుపర్చాలన్నారు. అన్ని వివరాలు నమోదు చేయడం వల్ల కేసులు, వ్యక్తుల పూర్తి సమాచారం తెలుస్తుందని అది అందరికీ ఉపయోగపడేలా దోహదం చేస్తుందన్నారు. గ్రేవ్ కేసులు, యూఐ కేసులు, పిటి కేసులు, మర్డర్, సైబర్ క్రైమ్ కేసులు, పోక్సో కేసులు, మిస్సింగ్ కేసులు, ఎస్సీ ఎస్టీ కేసులపై ఆరా తీస్తూ వాటి దర్యాప్తు పురోగతిపై ప్రత్యక దృష్టి ఉంచాలని నేరం చేసిన వారికి శిక్ష పడేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి. మహిళలలు చిన్న పిల్లలపై అఘాయిత్యాలు జరుగకుండా ప్రత్యక చర్యలు తీసుకోవడంతో పాటు అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారు, రౌడీ షీటర్లు, నేరచరిత్ర గలవారు,అనుమానితులు,గ్రేవ్ కేసులలోని నిందితులు, ఎన్.డి.పి.ఎస్, పోక్సో కేసులలో నిందితులు మెదలగు వారి కదలికలపై నిఘా ఉంచి వారు నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలి. రహదారి ప్రమాదాల,సైబర్ నేరాల నివారణ కొరకు జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పట్టణాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వీటికి అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని దిశ నిర్దేశం చేశారు. ఎన్ఫోర్స్‌మెంట్ పై ప్రత్యక దృష్టి ఉంచాలని, ప్రతిరోజు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి, మద్యం పిడి ఎస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా నిరోధించాలని, భాహిరంగ మధ్యపానం,డ్రంక్ అండ్ డ్రైవ్ ,మైనర్ డ్రైవింగ్ పై చర్యలు తీసుకోవాలి. నంబర్ ప్లేట్ లేని వాహనాలపై నిఘా ఉంచి తగిన చర్యలు తీసుకోవాలి. పి.జి.ఆర్.ఎస్ ఫిర్యాదులు నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూసుకోవాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు. ఈ కార్యాక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, డీఎస్పీలు ప్రమోద్, శ్రీనివాసులు, రామాంజీ నాయక్, జిల్లాలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# లైకాతో వివాదం..

## నటుడు విశాల్‌కు కోర్టులో చుక్కెదురు



ప్రముఖ తమిళ నటుడు విశాల్‌కు మద్రాసు హైకోర్టులో పాక్షిక ఊరట లభించింది. అదే సమయంలో న్యాయస్థానం నుంచి ఓ తీవ్రమైన ప్రశ్న కూడా ఎదురైంది. లైకా ప్రొడక్షన్స్‌కు చెల్లించాల్సిన రుణ వివాదంలో విశాల్‌ను దివాలా తీసిన వ్యక్తిగా ప్రకటించేందుకు సిద్ధమేనా? అని ధర్మాసనం ప్రశ్నించింది.

విశాల్ ఫిలిం ఫ్యాక్టరీ కోసం ఫైనాన్షియర్ అన్బుచెళియన్ నుంచి తీసుకున్న రూ. 21.29 కోట్ల రుణాన్ని లైకా సంస్థ చెల్లించింది. ఆ మొత్తం తిరిగి ఇచ్చే వరకు విశాల్ తన సినిమాల హక్కులను లైకాకు ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. అయితే విశాల్ ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించి సినిమాలు విడుదల చేశారని లైకా కోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో 30 శాతం వడ్డీతో అసలు చెల్లించాలని సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ విశాల్ అప్పీల్ చేశారు.సోమవారం ఈ అప్పీల్‌పై జస్టిస్ ఎస్ఎం సుబ్రహ్మణ్యం, జస్టిస్ ముహమ్మద్ షఫీక్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. విశాల్ తరపు న్యాయవాది వాదిస్తూ 30 శాతం వడ్డీ చట్టవిరుద్ధమని, వడ్డీనే రూ. 40 కోట్లకు చేరుకుంటుందని తెలిపారు. లైకా చెబుతున్నట్లు విశాల్ ధనవంతుడు కాదని పేర్కొన్నారు.దీనిపై స్పందించిన న్యాయమూర్తులు "అయితే విశాల్‌ను దివాలా తీసిన వ్యక్తిగా ప్రకటించమంటారా?" అని ప్రశ్నించారు. 30 శాతం వడ్డీని దోపిడీగా అభివర్ణించిన ధర్మాసనం సింగిల్ జడ్జి ఉత్తర్వులపై మధ్యంతర స్టే విధించింది. అయితే, రూ. 10 కోట్లను కోర్టులో డిపాజిట్ చేయాలని విశాల్‌ను ఆదేశిస్తూ, తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# ఆన్‌లైన్ వేధింపులపై సమంత పోరాటం..

## ఐక్యరాజ్యసమితితో కీలక భాగస్వామ్యం



ప్రముఖ సినీ నటి సమంత మహిళలపై పెరుగుతున్న ఆన్‌లైన్ వేధింపులకు వ్యతిరేకంగా పోరాడేందుకు ముందుకొచ్చారు. ఈ బృహత్కార్యం కోసం ఆమె ఐక్యరాజ్యసమితికి చెందిన 'యూఎన్ విమెన్ ఇండియా'తో చేతులు కలిపారు. ఆన్‌లైన్ వేదికగా మహిళలపై జరుగుతున్న హింసను అంతం చేయడమే లక్ష్యంగా నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు 16 రోజుల పాటు జరిగే ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో తాను పాలుపంచుకుంటున్నట్లు సమంత ఇంతకు ముందే స్వయంగా వెల్లడించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో తనకున్న 37 మిలియన్ల ఫాలోవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆన్‌లైన్ వేధింపులపై తన అనుభవాలను పంచుకున్నారు. "సోషల్ మీడియాలో అసభ్యకరమైన కామెంట్స్, ఆన్‌లైన్ బెదిరింపులు, డీప్ ఫేక్ ఫొటోల వంటి అనేక రూపాల్లో మహిళలు హింసకు గురవుతున్నారు. ఒకప్పుడు ప్రత్యక్షంగా జరిగే ఈ వేధింపులు ఇప్పుడు డిజిటల్ స్క్రీన్‌లపైకి చేరాయి. ఇది మానసికంగా కుంగదీస్తుంది, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా ఎన్నోసార్లు ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నానని తెలిపారు.

మహిళల్లో ఈ అంశంపై అవగాహన పెంచడమే ఈ ప్రచార కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని సమంత స్పష్టం చేశారు. ఆన్‌లైన్ హింసను అరికట్టడానికి మరింత బలమైన వ్యవస్థలు, కఠినమైన చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. యూఎన్ విమెన్ ఇండియా నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగం కావడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు సమంత పేర్కొన్నారు.

## బాలయ్య-గోపీచంద్ మలినేని సినిమా షురూ..

# యోధుడిగా నటసింహం



డిసెంబర్ మూడో వారం నుంచి రెగ్యులర్ షూటింగ్

నందమూరి బాలకృష్ణ, దర్శకుడు గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో రాబోతున్న కొత్త చిత్రం బుధవారం పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. 'వీర సింహా రెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ సినిమాకు 'ఎన్‌బీకే 111' అనే వర్కింగ్ టైటిల్ ఖరారు చేశారు. సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దర్శకులు బోయపాటి శ్రీను, బాబి కొల్లి, బుచ్చిబాబు, నిర్మాత కేవీఎన్ రామారావు తదితర సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ చిత్రాన్ని భారీ చారిత్రక యాక్షన్ డ్రామాగా రూపొందిస్తున్నారు. ఇందులో బాలకృష్ణ శక్తిమంతమైన యోధుడి పాత్రలో కనిపించనున్నారని చిత్రబృందం తెలిపింది. గోపీచంద్ మలినేని ఈ సినిమా కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అంతర్జాతీయ స్థాయిలో యాక్షన్ సన్నివేశాలను తీర్చిదిద్దేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో బాలకృష్ణ సరసన స్టార్ హీరోయిన్ నయనతార నటిస్తున్నారు. 'సింహా', 'శ్రీ రామరాజ్యం' చిత్రాల తర్వాత వీరిద్దరి కాంబినేషన్ పునరావృతం అవుతుండటంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం 'అఖండ 2' ప్రచార కార్యక్రమాల్లో ఉన్న బాలయ్య, డిసెంబర్ మూడో వారం నుంచి 'ఎన్‌బీకే 111' రెగ్యులర్ షూటింగ్‌లో పాల్గొననున్నారు.

## సెన్సార్ పనులు పూర్తి చేసుకున్న

# 'ఆంధ్రా కింగ్ తాలూకా'



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా, మహేష్ బాబు పి దర్శకత్వంలో వస్తున్న కమర్షియల్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. ఈ చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ సినిమాకు సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తమ ఎక్స్ ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించింది. "ఆంధ్రా కింగ్ తాలూకా చిత్రానికి సర్టిఫికెట్ వచ్చింది. అందరూ చూడదగ్గ సినిమా. నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్. బుకింగ్స్ ఇప్పుడు ఓపెన్ అయ్యాయి" అని పోస్ట్ చేసింది.

ఈ సినిమాపై రామ్ పోతినేని భారీ అంచనాలు పెట్టుకున్నారు. నటుడిగానే కాకుండా ఈ చిత్రంతో ఆయన గేయ రచయితగా కూడా అరంగేట్రం చేస్తున్నారు. 'నువ్వుంటే చాలే' అనే పాటకు రామ్ స్వయంగా సాహిత్యం అందించారు. వివేక్–మెర్విన్ ద్వయం స్వరపరిచిన ఈ పాటను ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఆలపించడం విశేషం.ఒక అభిమాని (సాగర్) బయోపిక్‌గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర ఓ ప్రముఖ నటుడు (సూర్య కుమార్) పాత్రలో కనిపించనున్నారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ వంటి ప్రముఖ నటులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సిద్ధార్థ నూని సినిమాటోగ్రఫీ, జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# జీడీ నాయుడు బయోపిక్...

## షూటింగ్ కు హెూండా గోల్డ్‌వింగ్ బైక్ పై వచ్చిన మాధవన్



విలక్షణ నటుడు ఆర్. మాధవన్ ప్రస్తుతం ప్రతిష్ఠాత్మక బయోపిక్ 'జీడీఎన్' చిత్రీకరణలో బిజీగా ఉన్నారు. భారతీయ పారిశ్రామిక మార్గదర్శకుడు, సాంకేతిక రూపకర్త గోపాలస్వామి దొరైస్వామి నాయుడు (జీడీ నాయుడు) జీవిత కథ ఆధారంగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ప్రస్తుతం ఈ సినిమా చివరి షెడ్యూల్ చిత్రీకరణ విదేశాల్లో శరవేగంగా జరుగుతోంది. ఈ సందర్భంగా మాధవన్ సోషల్ మీడియా వేదికగా అభిమానులకు షూటింగ్ విశేషాలను పంచుకుంటూ వారిలో ఆసక్తిని పెంచుతున్నారు.తాజాగా ఆయన తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ఆసక్తికరమైన వీడియోను పోస్ట్ చేశారు. ఆ వీడియోలో మాధవన్, అత్యంత ఆధునికమైన హెూండా గోల్డ్‌వింగ్ స్పోర్ట్స్ టూరింగ్ బైక్‌పై షూటింగ్ లొకేషన్‌కు రావడం చూడొచ్చు. బైక్ ఆపిన తర్వాత, "జీడీ నాయుడు గారి సినిమా షూటింగ్‌కు రావడానికి ఇదే అత్యుత్తమ మార్గం. మీరేమంటారు?" అని నవ్వుతూ ప్రశ్నించి, అక్కడి నుంచి ముందుకు సాగిపోయారు. ఈ వీడియోకిఅనే క్యాప్షన్ జోడించి, తన సంతోషాన్ని ఎమోజీల రూపంలో వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.గత అక్టోబర్‌లో చిత్ర బృందం ఈ సినిమా ఫస్ట్ లుక్ టీజర్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఆ టీజర్‌లో జీడీ నాయుడు పాత్రలోకి మాధవన్ పూర్తిగా పరకాయ ప్రవేశం చేసినట్లు కనిపించారు. తన వర్క్‌షాప్‌లో తీవ్రంగా పనిచేస్తున్న శాస్త్రవేత్తగా ఆయన కనిపించారు. మొదట వెల్డింగ్ షీల్డ్‌తో ముఖం కప్పి ఉన్నా, ఆ తర్వాత దాన్ని తొలగించగా, కళ్లజోడుతో వయసు మళ్లిన గంభీరమైన అవతారంలో దర్శనమిచ్చారు. 'భారతదేశపు ఎడిసన్'గా పేరుగాంచిన జీడీ నాయుడు పాత్రలో ఆయన మేకోవర్ అద్భుతంగా ఉందని ప్రశంసలు వెల్లువెత్తాయి. ఆ టీజర్‌ను పంచుకుంటూ, "జీడీ నాయుడు స్ఫూర్తి అధికారికంగా ఆవిష్కరించబడింది. అసమానమైన దార్శనికత, ఉన్నతమైన ఆశయం, దృఢమైన సంకల్పం ఉన్న ఒక వ్యక్తికథ ఇది" అని మాధవన్ పేర్కొన్నారు.'జీడీఎన్' చిత్రం కోయంబత్తూరుకు చెందిన స్వయంకృషితో ఎదిగిన ఇంజనీర్, ఆవిష్కర్త, పారిశ్రామికవేత్త అయిన గోపాలస్వామి దొరైస్వామి నాయుడు జీవితాన్ని కళ్లకు కడుతుంది. దేశంలో మొట్టమొదటి స్వదేశీ ఎలక్ట్రిక్ మోటారును అభివృద్ధి చేసి భారతీయ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత ఆయనది. పెట్రోల్ ఇంజన్లు, టికెట్ మెషీన్లు, వ్యవసాయ పరికరాలు వంటి మరెన్నో ఆవిష్కరణలు ఆయన చేశారు.

# ప్రభాస్ సినిమాలో రెండు సీన్లే అనుకున్నా

## హీరోయిన్ మాళవిక మోహనన్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్'. ఈ సినిమాతో మలయాళీ ముద్దుగుమ్మ మాళవిక మోహనన్ తెలుగు తెరకు కథానాయికగా పరిచయం కానున్నారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, ఈ చిత్రంలో తన పాత్ర గురించి ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. సాధారణంగా స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్ పాత్రలకు పెద్దగా ప్రాధాన్యం ఉండదనే అభిప్రాయం ఉందని, తాను కూడా మొదట అలాగే అనుకున్నానని ఆమె తెలిపారు."ది రాజా సాబ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించబోతున్నాను. స్టార్ హీరో సినిమాలో అవకాశం అనగానే, రెండు పాటలు, నాలుగైదు సన్నివేశాలకే పరిమితం అనుకున్నాను. కానీ ఆ విషయంలో నేను చాలా అదృష్టవంతురాలిని. ఈ సినిమాలో నాకు మంచి ప్రాధాన్యమున్న పాత్ర లభించింది. ఒక కథానాయికకు, అది కూడా తొలి తెలుగు సినిమాలోనే ఇంత మంచి పాత్ర దొరకడం నిజంగా గొప్ప విషయం" అని మాళవిక వివరించారు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని, దీని కోసం తాను ఎంతగానో ఎదురుచూస్తున్నానని ఆమె అన్నారు. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హారర్ కామెడీ చిత్రంలో మాళవికతో పాటు నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ కూడా ఇతర కథానాయికలుగా నటిస్తున్నారు. ప్రభాస్, మాళవిక మధ్య రొమాంటిక్ సన్నివేశాలతో పాటు కొన్ని భయానక అంశాలు కూడా ఉన్నట్లు సమాచారం.